క్లుప్తంగా

పరిశుభ్రత పాటించండి



పాలగూడెంలో పాఠశాల పరిశీలిస్తున్న స్వచ్ఛభారత్ టీమ్ సభ్యురాలు శుభాకాంత్

ఏలూరు రూరల్ : వసతి గృహాల్లో పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛభారత్ టీమ్ సభ్యురాలు శుభాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పాలగూడెంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. గ్రామంలో బహిరంగ మల విసర్జన నిర్మూలనపై ఆరా తీసారు. సంపూర్ణ బహిరంగ మలవిసర్జన నివారణ గ్రామం (ఓడీఎఫ్ ప్లస్)గా ప్రకటించాలంటే మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు.

మొండికోడు పాఠశాల అభివృద్ధికి చర్యలు



మొండికోడు పాఠశాల రహదారిని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసిన దృశ్యం

ఏలూరు రూరల్: మొండికోడు ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు చెప్పారు. నాడు–నేడు నిధులతో పాఠశాల ప్రహరీ, తరగతి గదుల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు. పాఠశాలను మరింత సుందరంగా, మౌళిక వసతులతో అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా సుమారు రూ.2లక్షలతో పాఠశాల గ్రావెల్ రోడ్డును సీసీరోడ్డుగా మారుస్తామని తెలిపారు. స్వచ్ఛభారత్ కమిటీ సభ్యురాలు సీహెచ్ సుభాకాంత్, ఎంపీడీవో ప్రణవి, ఈఓపీఆర్డీ సరళకుమారి తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంలకు ఆ బాధ్యతలు అప్పగించడం సరికాదు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పాఠశాలలో ఫిర్యాదు బాక్సులను ప్రధానోపాధ్యాయులతో అధికారుల కార్యాలయాలకు తీసుకురమ్మనడం సరైన చర్య కాదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రవికుమార్, వీవీ నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో ఇదే విధానం కొనసాగిస్తే ఆందోళన చేపడతామన్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారి వెంటనే తగు వివరణ సంబంధిత మండల పట్టణ విద్యాశాఖ అధికారులకు ఇచ్చి భవిష్యత్తులో ఈ కంప్లైంట్ బాక్సులను తీసుకువెళ్లే బాధ్యత సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లేదా సచివాలయ మహిళా పోలీస్ లేదా సీఆర్‌పీలకు అప్పగించాలని కోరారు.

జగనన్న కాలనీల్లో జోరుగా ఇళ్ల నిర్మాణాలు

- నిర్మాణాలను వేగవంతం చేసే ప్రయత్నాల్లో అధికారులు
- ఉగాది నాటికి సామూహిక గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు



ఏలూరు నియోజకవర్గంలో చొదిమెళ్లలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు



ఏలూరు జగనన్న కాలనీల్లో వేగంగా ఇళ్ల నిర్మాణాలు

ఏలూరు టౌన్ : ఏలూరు నియోజకవర్గంలో గృహ నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. జగనన్న కాలనీలు కాదు ... ఊర్లుగా రూపుదిద్దుకుంటున్నాయి. నియోజకవర్గంలోని మూడు చోట్ల భారీ ఎత్తున ఊర్లు నిర్మాణం సాగుతోంది... ఆయా ప్రాంతాలు కొత్తరూపు సంతరించుకుంటున్నాయి. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక శ్రద్ధతో భారీ సంఖ్యలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు. ఏలూరులో ఏ ఒక్క పేదవాడు ఇల్లు లేకుండా ఉండకూడదనే సత్ సంకల్పంతో ఎమ్మెల్యే నాని పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేయించుకున్నారు. ఏలూరు నియోజకవర్గంలో సుమారుగా 30 వేలకు పైగా ఇళ్లు మంజూరయ్యాయి. తొలి దశలో 15,000 ఇళ్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. బెంగుళూరుకు చెందిన కార్పొరేట్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. ఏలూరుకు సంబంధించి చోదిమెళ్ళ, కొమడవోలు, పోణంగి మూడు కాలనీల్లో నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి.

ఏలూరు ఎమ్మెల్యే నానితోనే సాధ్యం :

ఏలూరు నియోజకవర్గంలో గత రెండు దశాబ్దాలుగా కేవలం ఆళ్ల నాని ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనే పేదలకు ఇళ్లు మంజూరు పెద్ద ఎత్తున జరిగిందనే అభిప్రాయం ఉంది. గతంలోనూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ హయాంలో పోణంగిలో వైఎస్సార్ కాలనీ, మాదేపల్లి, వంగాయగూడెంలో పేదలకు ఇళ్ల కాలనీలు నిర్మాణం చేపట్టిన ఘనత ఎమ్మెల్యే నానికే దక్కుతుంది. ఆయన హయాంలో అప్పట్లోనే సుమారుగా 9వేల నుంచీ 12వేల వరకూ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు జరిగినట్లు చెబుతున్నారు. ఇక తాజాగా మరోసారి ఏకంగా అనూహ్య రీతిలో 30వేలకు పైగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా, ఇళ్ల నిర్మాణాలు సైతం వేగంగా సాగుతున్నాయి. గత టీడీపీ హయంలో టిడ్కో ఇళ్లు పేరుతో టీడీపీ నేతలు దోచుకోవటం తప్ప చేసిందేమీ లేదని ఆ వర్గాలు పెదవి విరుస్తున్నాయి.

రూపుదిద్దుకుంటోన్న ఊర్లు :

ఏలూరు పరిధిలో పోణంగి, చొదిమెళ్ల, కొమడవోలు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఫస్ట్‌ఫేజ్‌లో 15వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూపుదిద్దుకున్న ఇళ్ల నిర్మాణాలతో కాలనీలు ఎంతో చూడ ముచ్చటగా కనిపిస్తున్నాయి. కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి మెరక ఎప్పుడో పూర్తి చేయగా, రోడ్లు నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. కాలనీల్లో అంతర్గత రహదార్ల నిర్మాణాలకు విద్యుత్ సదుపాయం సమకూర్చడంతో కాలనీలు విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నాయి. కాలనీల్లో డ్రెయిన్ల నిర్మాణాలు చేపడుతున్నారు. విద్యుత్ సరఫరా లోవోల్టేజ్ సమస్య లేకుండా ట్రాన్స్‌ఫార్మర్స్‌ను సైతం ఏర్పాటు చేశారు. తాగునీటికి సైతం ముందుస్తుగానే చర్యలు తీసుకుంటూ లబ్ధిదారులకు జగనన్న కాలనీల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాల కల్పనకు శ్రద్ధ వహిస్తున్నారు.

ఇళ్ల నిర్మాణాలకు సహకరిస్తున్నాం

లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తోంది. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఆర్థిక లేమితో ఇబ్బంది పడే లబ్ధిదారులకు స్వయం సహాయక గ్రూపు ద్వారా మరో రూ.35 వేల నిధులు మంజూరు చేయించాం. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి సహకరిస్తున్నాం. నిర్మాణ సామగ్రి నాణ్యత కలిగినవి తక్కువ ధరకు అలబ్ధిదారులకు అందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

– ఏలూరు కార్పొరేషన్ పీవో, కృష్ణమూర్తి

సీఎం జగన్‌తోనే ... మాకు సొంతిల్లు

సీఎం జగన్, ఎమ్మెల్యే ఆళ్ల నాని దయ వల్ల మేం ఇల్లు కట్టుకోగలిగాం. సకాలంలో ఇళ్ల నిర్మాణాలకు ముందస్తుగానే తక్కువ ధరకు మెటీరియల్ అందించారు. కాలనీలో విద్యుత్ సదుపాయం, మంచినీటి సదుపాయం కల్పించారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోంది. సొంతిల్లు సాకారమవుతుందని కలలో కూడా ఊహించలేదు. నేడు మాకల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉంది.

– కే.వెంకటలక్ష్మి, గృహ లబ్ధిదారులు , ఏలూరు

చేనేత రంగాన్ని ఆదుకోవాలి

ఏలూరు (టూటౌన్) : రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతరంగానికి రూ. 2 వేల కోట్లు కేటాయించి చేనేత రంగాన్ని ఆదుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాసా రత్నకుమార్, పిచ్చుక ఆదిశేషులు ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో వ్యవసాయం అనంతరం అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగమని గుర్తు చేశారు. గత పార్లమెంట్ సమావేశంలో ఎంపీ విజయ్‌సాయిరెడ్డి చేనేతకు 25 వేల కోట్లు కేటాయించాలని కోరారన్నారు. రాష్ట్రంలో సహకార రంగానికి ప్రభుత్వం యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, బకాయి ఉన్న వాటికి నిధులు కేటాయించాలని కోరారు. నేతన్న నేస్తం పథకం సొంతిల్లు ఉన్నవారికి మాత్రమే అమలు చేస్తున్నారని, షెడ్డుల్లో పనిచేస్తున్న కార్మికులకు వర్తింప చేయడం లేదన్నారు. షెడ్డుల్లో పనిచేసే చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకాన్ని వర్తింప చేయాలని రత్నకుమార్, ఆదిశేషులు కోరారు.

19న గుంటూరులో కబడ్డీ జట్ల ఎంపిక

ఏలూరు రూరల్: ఈ నెల 23వ తేదీ నుంచి 26 వరకూ హర్యానాలో 69వ సీనియర్ మహిళ జాతీయ కబడ్డీ పోటీలు జరగనున్నాయని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్‌కోచ్ బి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టును ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు గుంటూరు బిఆర్ స్టేడియంలో ఎంపిక జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ వైస్‌చైర్మన్ కె హర్షవర్ధన్ పరివేక్షణలో జరిగే ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన క్రీడాకారులు జాతీయ పోటీల్లో పాల్గొనే అర్హత సాధిస్తారన్నారు.

ఇంటి పన్ను చెల్లింపుతో వడ్డీ రాయితీ



ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న కోఆప్షన్ సభ్యులు పెదబాబు, అసిస్టెంట్ కమిషనర్ బాపిరాజు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు

ఏలూరు టౌన్ : నగరవాసులకు ఇంటి పన్ను, ఖాళీ పన్ను బకాయిలపై వడ్డీ రాయితీ ఇస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలకమైన నిర్ణయం తీసుకున్నారని, ఈ నిర్ణయంతో నగరవాసులకు భారీగా ఊరట లభిస్తుందని ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు. ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలో నగర అసిస్టెంట్ కమిషనర్ చోడే బాపిరాజు, డిప్యూటీ కమిషనర్ కే.వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన వివరాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇంటిపన్ను, ఖాళీ స్థలాల పన్నులు సుమారుగా వడ్డీతో కలిపి రూ.40కోట్లు బకాయిలు ఉండగా తాజా ఉత్తర్వులతో నగర ప్రజలకు వడ్డీ రాయితీ ద్వారా రూ.15కోట్లు మేర లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా నగర ప్రజలకు వడ్డీ రాయితీ అనేది లేదనీ, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు ఈ వడ్డీ రాయితీ అవకాశాన్ని నగర ప్రజలంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు కందుల శోభ, తూము అరుణ, ఏ.విజయభారతి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు పీ.గాంధీ, ఎన్.రవి, కేహెచ్‌జీ సాయిపవన్ ఉన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు రూరల్: తుఫాన్ హెచ్చరిక కారణంగా ఏలూరు డివిజన్ పరిధిలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ ఉపసంచాలకులు ఎ సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. వరిపైరుకు వర్షాలు పడే సమయంలో నీటిని బయటకు తోడేయాలన్నారు. చేను వాలిపోయినట్లైతే నీటిని బయటకు తీసి మళ్లీ నిలబెట్టుకోవాలన్నారు.

మహిళలు సీఎంకు మద్దతుగా నిలవాలి

ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని



ఎమ్మెల్యే ఆళ్ల నానికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న హేలాపురి ఆర్యవైశ్య మహిళా ప్రతినిధులు, నాయకులు

ఏలూరు టౌన్: రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేస్తూ... మహిళల పక్షపాతిగా ఉంటూ పురుషులతో సమానంగా రాజకీయ రంగంలోనూ ప్రాధాన్యత కల్పిస్తూ అండగా నిలబడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు మద్దతు ఇవ్వాలని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. ఏలూరు శ్రీరామనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నానిని ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. హేలాపురి ఆర్యవైశ్య మహిళల శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సంబరాలకు ఆళ్ల నానికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ప్రచారాలకు, ఎన్నికల హామీలకు మాత్రమే పరిమితమైన మహిళా సాధికారితను సుసాధ్యం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా లోకానికి అండగా నిలిచారని చెప్పారు. మహిళ బాగుంటేనే కుటుంబం, సమాజం, రాష్ట్రం బాగుంటాయనే ఉన్నత సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కేవలం సంక్షేమ పథకాలు అందించటమే కాకుండా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లోనూ మహిళలు పురోభివృద్ధి సాధించేలా ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని ఆయన తెలిపారు. నామినేటెడ్ పదవులు, అనుబంధ సంఘాల కమిటీల్లోనూ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళల రక్షణకు దిశ యాప్, మహిళా పోలీస్‌స్టేషన్లు, ప్రత్యేకంగా పోక్సో చట్టాలు, కోర్టులు ఏర్పాటుతో బాధితులకు సత్వర న్యాయం అందించేలా ప్రత్యేక చొరవ చూపించారని తెలిపారు. ఆర్యవైశ్య మహిళలంతా ఉగాది సంబరాలు నిర్వహించటం అభినందనీయమనీ, నిత్యం కుటుంబ బాధ్యతల్లో శ్రమించే మహిళలు ఇలాంటి కార్యక్రమాలతో మనో ఉల్లాసం పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ కురెళ్ల రాంప్రసాద్, ఆరవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.రమాదేవి, కోఆప్షన్ సభ్యులు గుడివాడ రామచంద్రకిషోర్, ఆర్యవైశ్య నాయకులు ఉన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	22	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	34	చిక్కుడు కాయలు	60
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	48-72
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	08-10
బెండకాయలు	48	కంద	46
పచ్చిమిర్చి	38	బీట్‌రూట్	34
కాకర కాయలు	36-40	కీరా దోస	40
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	76
బీరకాయలు (పందిరి)	54	అల్లం	80
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	13
క్యారెట్	30	పాలకూర	10
దొండకాయలు	40	చుక్కకూర	10
బంగాళదుంపలు	20	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	07
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	30-38	బఠాణీ	76
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	66
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	26-30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	30
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	25
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	39
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	32

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	19
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	30
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	08
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	38
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	23
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.15	34820	26
ఏలూరు -బీహెచ్ఈఎల్	09.00	4794	29
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	27
ఏలూరు - తిరుపతి	16.00	4830	27

ఉత్సాహంగా సీఆర్ఆర్ 77వ వార్షికోత్సవం



సీఆర్ఆర్ మహిళా కళాశాలలో బాపినీడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కరస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరంలోని సీఆర్ రెడ్డి అటానమస్ కళాశాల 77వ వార్షికోత్సవం, అల్లూరి బాపినీడు 112వ జయంతి కార్యక్రమాలను శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌రెడ్డి విద్యా సంస్థల పాలకమండలి కార్యదర్శులు ఎంబీఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాదాత అల్లూరి బాపినీడు సేవలను, విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. కళాశాల కరస్పాండెంట్ కేవీస్ విష్ణుమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రిన్సిపల్ కేఏ రామరాజు కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న 19 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అలోక్‌కుమార్‌రాయ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని, తద్వారా వివిధ రంగాల్లో రాణించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఎన్.శ్రీనివాసరావు, పీ.విజయ్‌కుమార్‌లకు అల్లూరి బాపినీడు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఆర్ విద్యా సంస్థలు పాలక మండలి ప్రతినిధులు కొడాలి వెంకట సుబ్బారావు, ఎల్.శివరామ్‌ప్రసాద్, కేవీఆర్ఎస్ఎస్ కొండయ్యరావు, ఏ.వీరభద్రరావు, కే.విశ్వేశ్వరరావు, ఎం. రత్నాకర్, ఎస్.హేమలత, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ఆర్ మహిళా కళాశాలలో...

సీఆర్ఆర్ మహిళా కళాశాలలో నిర్వహించిన అల్లూరి బాపినీడు 112వ జయంతి కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు, ప్రిన్సిపల్ పీ.శైలజ, వైస్ ప్రిన్సిపల్ ఎస్.అనూరాధ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కే.ఝాన్సీలక్ష్మి పాల్గొని బాపినీడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ఏలూరు (టూటౌన్): మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బీ.సోమయ్య కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఏలూరు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి మున్సిపాల్టీలకు చెందిన కార్మికులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏలూరు అధ్యక్షులు లావేటి కృష్ణారావు, జంగారెడ్డిగూడెం కార్యదర్శి బీ.బాలరాజు, క్లాప్ ఆటో డ్రైవర్ల నాయకులు భట్టు సుగుణరావు, బండి భవాని తదితరులు మాట్లాడారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్ఓ ఏవీఎస్ఎన్ మూర్తికి అందచేశారు.

నూకాలమ్మ జాతరను వైభవంగా నిర్వహించండి



ఎమ్మెల్యే ఆళ్ల నానికి నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరంలోని కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానానికి ఘన చరిత్ర ఉందని ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. శుక్రవారం కొత్తపేటలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు నానిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి 43వ జాతర మహోత్సావాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ నూకాలమ్మ అమ్మవారి జాతరను అత్యంత ఘనంగా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ ఏర్పాట్లు చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, కార్పొరేటర్ పాలిమేర దాసు, వైసీపీ నాయకులు జనపరెడ్డి కృష్ణ, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నక్కా నాగేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

19న పెన్షనర్లు కాకినాడ తరలిరావాలి

ఏలూరు (టూటౌన్): ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఏపీఆర్‌పీఏ) రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వీజీఎంఆర్ కృష్ణారావు కోరారు. నర్సింహారావుపేటలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న అసోసియేషన్ రెండో మహాసభలు కాకినాడలో జరుగుతున్నాయన్నారు. సభలకు జిల్లాలోని ఈపీఎఫ్95 పెన్షన్‌దారులు హాజరుకావాలని కోరారు. కనీసం పెన్షన్ రూ. 9 వేలకు డీఆర్‌తో కలిపి సాధించుకోవడానికి పోరాటాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీకే మోహనరావు తదితరులు మాట్లాడారు. నాయకులు బీ.జగన్నాధరావు, జీ.కోటేశ్వరరావు, జనార్దన్, కామేశ్వరరావు పాల్గొన్నారు.